

## తిరుమలలో నీటి లభ్యతపై అపోహలు వద్దు

- మిగతా 2లో..

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

ఆదివారం, 25 జూలై 2024 విజయవాడ సంపుటి: 01 - సంచిక : 76 పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

IRS PUBLICATIONS


irspublications12@gmail.com

## తగ్గుతున్న మోడీ బ్రాండ్ ఇమేజ్

- అదే బాటలో అమిత్, యోగి
- రాహుల్‌కు పెరుగుతున్న ప్రజాదరణ ఎన్నికలొస్తే కాంగ్రెస్ స్కోరు సెంచరీ దాటేస్తుంది
- ఓట్లూ పెరుగుతాయి
- హర్యానాలో ప్రభుత్వం కాంగ్రెస్‌దే
- 'ఇండియా టుడే' మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే
- ప్రధానికి ప్రజాదరణ తగ్గుతోంది

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, ఆగస్టు 24**

ప్రధాని మోడీకి ప్రజాదరణ తగ్గిపోతోందని సర్వే తేల్చి చెప్పింది. ఆయన పనితీరు పట్ల ఇప్పటికీ మెజారిటీ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రజాదరణ మాత్రం క్రమేపీ తగ్గుతూ వస్తోంది. మోడీ పనితీరు బాగుందని 2020 ఆగస్టులో ఏకంగా 78 శాతం మంది అభిప్రాయపడ్డారు. అయితే నాలుగు సంవత్సరాలకే అది 59 శాతానికి పడిపోయింది. మోడీ పనితీరుపై 22 శాతం మంది పెదవి విరవడం గమనార్హం.



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించి రెండు నెలలు దాటింది. ఈ ఫలితాలు ప్రతిపక్ష పార్టీలకు ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఊపిరి పోశాయి. ఎన్నికల అనంతరం జరిగిన మొదటి పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు అనేక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఇరుకున పెట్టాయి. ప్రధాని నరేంద్ర మోడీ బ్రాండ్ ఇమేజ్ కూడా క్రమేపీ మసకబారుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికిప్పుడు దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై 'ఇండియా టుడే' పత్రిక మూడ్ ఆఫ్ ది నేషన్ (ఎంఓటీఎన్) పేరిట తాజాగా సర్వే నిర్వహించింది. ఇండియా టుడే కోసం సీఓటర్ సంస్థ జూలై 15వ తేదీ నుండి ఈ నెల 10వ తేదీ వరకూ సర్వే నిర్వహించింది. లోక్‌సభలోని మొత్తం 543 నియోజకవర్గాల్లోని 40,591 మంది నుండి అభిప్రాయాలు సేకరించారు.

### కాంగ్రెస్ ఓట్లు, సీట్లు పెరుగుతాయి

ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగితే

- మిగతా 2లో..



### బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం

## ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా




**బాపట్ల-సూర్య వాస్తవం**

బాపట్లలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదం జరిగింది. సైన్స్ ల్యాబ్ లో ప్రమాదకర వాయువులు విడుదల కాగా, ఈ వాయువులు పీల్చి 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థులను కేంద్రీయ విద్యాలయ సిబ్బంది హుటాహుటీన బాపట్ల ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల ప్రాణాలకేమీ ప్రమాదం లేదని వైద్యులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ముప్పు లేదని వైద్యులు చంద్రబాబుకు తెలిపారు. విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు నిర్దేశించారు.

### అమెరికాతో

## భారత్ రక్షణ ఒప్పందం

- పెంటగాన్‌లో లాయిడ్, రాజ్‌నాథ్ సింగ్ భేటీ



- మిగతా 2లో..

### పరిశ్రమల్లో ప్రమాదాలు

# పునరావృతం కారాదు

### - పరిశ్రమల యాజమాన్యాలతో హోంశాఖ మంత్రి అనిత



**అనకాపల్లి-సూర్య వాస్తవం:** సేఫ్టీ ఆడిట్ నిర్వహించి లోపాలను సరిచేసుకోవాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. ఫార్మా, ఇతర పరిశ్రమల్లో ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాద రహిత పారిశ్రామిక కేంద్రంగా గుర్తింపు పొందేలా ప్రయత్నం చేయాలని సూచించారు. పరిశ్రమల భద్రతపై అనకాపల్లిలోని ఎస్ఆర్.శంకరన్ భవన్‌లో పరిశ్రమల యజమానులు, అధికారులతో కలిసి శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫైర్, గ్యాస్ లీకైనప్పుడు అప్రమత్తం చేసే అలార్మింగ్ వ్యవస్థ పనిచేసేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పైపులైన్ బాగాలేదని తెలియజేసినా ఎసెన్షియా యాజమాన్యం పట్టించుకోలేదని తెలిపారు. ఆ నిర్లక్ష్యమే కంపెనీలో 17 మంది మరణానికి దారితీసిందన్నారు. తక్కువ జీతాలకు నైపుణ్యంలేని కార్మికులతో పనిచేయించడం కూడా ప్రమాదాలకు దారితీస్తోందని వివరించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు సురక్షితంగా బయటపడే నైపుణ్యాలను మాక్‌డ్రిల్ ద్వారా మెళకువలు నేర్పించాలని సూచించారు. కొన్ని పరిశ్రమల్లో వెంటిలేషన్ కూడా సరిగాలేదని అసహనం వ్యక్తం చేశారు. పరిశ్రమల ప్రాంతాల్లోని స్టేషన్లలో పోలీసులను పెంచనున్నట్లు తెలిపారు. అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ పరిశ్రమల భద్రత సలహాదారులను సంప్రదించి భద్రతా ప్రమాణాల అమలుకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ ఇండిస్ట్రియల్ సేఫ్టీ ప్రొటోకాల్‌ను అమలు చేయడం ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. ప్రమాద సమయాల్లోనే కాకుండా సాధారణ రోజుల్లోనూ భద్రత అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయకృష్ణన్, జెఎన్‌పిసి మ్యూచువల్లీ ఎయిడెడ్ సొసైటీ ఫర్ రిస్క్ మిటిగేషన్ కార్యదర్శి జె.సుబ్బారావు, అచ్యుతాపురం సెజ్ అసోసియేషన్ అధ్యక్షులు మన్యప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా

- మిగతా 2లో..

## 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు

### - ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి-సూర్య వాస్తవం:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30వ తేదిన జరిగే వనమహోత్సవాన్ని విజయవంతం చే యాలని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఇందులో ప్రజలు, ముఖ్యంగా యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు తెలిపారు. నగరవనాల అభివృద్ధిపై శనివారం అటవీశాఖ అధికా రులతో చర్చించారు. ప్రతిగ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్య క్రమాన్ని వేడుకలా చేయాలని వెల్లడిం చారు. ప్రభుత్వ శాఖలతో పాటు అన్ని విద్యాసంస్థలు, విశ్వవిద్యలయాలు, పరిశ్రమలంన్నిటినీ పాలు పంచుకొనేలా

- మిగతా 2లో..



## పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

### రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా

**విశాఖపట్నం-సూర్య వాస్తవం:** : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేశ్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన ఇసుక డిపోను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌తో కలిసి ఆయన శనివారం సందర్శించారు. అక్కడ

- మిగతా 2లో..



## పరిశ్రమల్లో ప్రమాదాలు పునరావృతం కారాదు

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమల అధికారి శ్రీధర్, ఎస్‌పి దీపిక, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ చిన్నారావు పాల్గన్నారు.

### పరిశ్రమల తనిఖీ అధికారిపై అనిత అసహనం

'మీ తెలివి తేటలు ఇక్కడ కాదు. పూర్తి సమాచారంతో ఇక్కడకొచ్చి కూర్చొన్నా. బ్రాండిక్స్‌లో ఎన్నిసార్లు తనిఖీ చేశారో చెప్పండి' అని జిల్లా పరిశ్రమల తనిఖీ అధికారి చిన్నారావుపై హెూం శాఖ మంత్రి అనిత అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో పరిశ్రమల ప్రమాదాలను చిన్నారావు వివరిస్తుండగా మంత్రి అనిత జోక్యం చేసుకొని భద్రత పాటించని పరిశ్రమలపై ఏ చర్యలు తీసుకున్నారు? ఎన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేశారు? లోపాలను గుర్తించినా భద్రతా ప్రమాణాలు పాటించేలా ప్రయత్నం ఎందుకు చేయడంలేదు ? అని నిలదీశారు. ఎసెన్షియా ఫార్మాలో జరిగిన ప్రమాదంలో 17 మంది మృతికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని, పైపులైన్ బాగుచేసివుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని అన్నారు. దీనిపై చిన్నారావు వివరణ ఇవ్వగా ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాదంలో 15 మంది ప్రాణాలు కాపాడిన అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు.

## అమెరికాతో భారత్ రక్షణ ఒప్పందం

**వాషింగ్టన్-సూర్య వాస్తవం:** అమెరికాతో భారత్ తాజాగా మరో రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ లాయిడ్‌తో కలసి పెంటగాన్‌లో ఒప్పందంపై సంతకాలు చేశారు. కీలకమైన జాతీయ భద్రతకు విషయంలో ఈ సెక్యూరిటీ ఆఫ్ సప్లై అరేంజ్‌మెంట్ (సొసా) ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయివంటిదని అమెరికన్ రక్షణ శాఖ గురువారం నాడొక ప్రకటనలో తెలిపింది. అమెరికా స్పాన్సర్డ్ సొసాలో భారత్ 18వ భాగస్వామిగా ఉంది. ఇప్పటికే బ్రిటన్, ఇజ్రాయిల్, వివిధ యూరోపియన్ యూనియన్ దేశాలు, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా తదితర దేశాలు ఈ సొసా లో చేరాయి. రక్షణ పరిశ్రమలో అమెరికా, భారత్ మధ్య సహకార విస్తరణకు 2023లో రూపొందించిన రోడ్ మ్యాప్‌లో భాగంగానే సొసా ఒప్పందంలో భారత్ చేరినట్లు అమెరికన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిని ధ్రువీకరిస్తూ భారత రక్షణ మంత్రిత్వశాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదలజేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నాలుగు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ కంపెనీలతో చర్చలు జరిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని శ్రీఘ్రతరం చేసేందుకు భారత భాగస్వాములతో కలిసి పనిచేసేందుకు రావాల్సిందిగా వారిని ఆహ్వానించామని రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అమెరికా రక్షణ పరిశ్రమ అధిపతులతో యుఎస్ఐఎస్‌పిఎఫ్ (యుఎస్ ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్) బోర్డు సభ్యులతో జరిపిన విందు సమావేశంలో విజన్ 2047లో అమెరికన్ కంపెనీల నుండి వచ్చే పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌తో భేటీ తరువాత అమెరికా జాతీయ భద్రతా సలహాదారు సులివాన్‌తో చర్చించారు. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని విస్తృతం చేయడంపై చర్చించారు.

## 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాలు అభివృద్ధికి కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఆమోదం తెలియజేసిందని తెలిపారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని వెల్లడించారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. 11 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాల్టీల పరిధిలో నూతనంగా నగర వనాల అభివృద్ధి నిమిత్తం తొలివిడతగా రూ.15.4కోట్లను కేంద్ర పర్యావరణ, అటవీశాఖ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 50 నగర వనాల అభివృద్ధికి వేగంగా పనులు సాగుతున్నాయని, వీటిల్లో 30 వనాల పనులు 100 రోజుల్లో పూర్తికావస్తాయని అధికారులు ఉపముఖ్యమంత్రికి వివరించారు.

## పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

(మొదటిపేజీ తరువాయి)

అనుసరిస్తున్న విధానాలు, అవలంబిస్తున్న పద్ధతులను పరిశీలించారు. ఇసుక నిల్వలు, సరఫరా విధానం, బుకింగ్ ప్రక్రియ ఇతర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోడింగ్, బుకింగ్ వివరాల గురించి ఆరా తీశారు. అనంతరం పినమడక సచివాలయాన్ని సందర్శించి బుకింగ్ ప్రక్రియను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. బిల్ పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇసుక సరఫరా సజావుగా నిర్వహించాలని, ఎలాంటి లోపాలూ తలెత్తకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం 58 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ క్రమంలో ఇసుక కోసం వచ్చిన పౌరులతో ముకేశ్ కుమార్ మీనా మాట్లాడారు. పలు విషయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మైన్స్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తగ్గుతున్న మోడీ బ్రాండ్ ఇమేజ్

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ బలంలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చునని సర్వే తెలిపింది. అయితే కాంగ్రెస్ స్కోరు మాత్రం సెంచరీ దాటుతుందని చెప్పింది. మోడీ 3.0 ప్రభుత్వం మూడో నెలలో అడుగు పెట్టిన నేపథ్యంలో జరిపిన సర్వే ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఎన్డీఏ బలం మరో ఆరు స్థానాలు పెరిగి 299కి చేరుతుంది. ప్రతిపక్ష ఇండియా కూటమి ఒక స్థానాన్ని కోల్పోయి 233 సీట్లు కైవసం చేసుకుంటుంది. పార్టీల వారీగా చూస్తే బీజేపీకి మరో నాలుగు స్థానాలు అదనంగా వస్తాయి. అంటే ఆ పార్టీ 244 సీట్లు గెలుచుకుంటుందన్న మాట. దాని ఓట్ల శాతం కూడా స్వల్పంగా పెరుగుతుంది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతం 37.7 నుండి 36.56కి తగ్గింది. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఆ పార్టీకి 38 శాతం ఓట్లు రావచ్చునని సర్వే అంచనా వేసింది. మొత్తంగా చూస్తే ఎన్డీఏకు 43.7 శాతం ఓట్లు రావచ్చు.

ఇక ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని గణనీయంగా పెంచుకుంటుందని ఎంఓటీఎన్ సర్వే చెబుతోంది. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఆ పార్టీకి 106 స్థానాలు వస్తాయి. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చింది కేవలం 44 సీట్లు మాత్రమే. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి 52 సీట్లు దక్కాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో 99 స్థానాలు లభించాయి. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఆ పార్టీ ఓట్ల శాతం కూడా 21.2 నుండి 25.4కు పెరుగుతుందని సర్వే అంచనా.

### మోడీ, రాహుల్ మధ్య తగ్గుతున్న అంతరం

తదుపరి ప్రధానిగా ఎవరికి ఓటేస్తారని అడిగిన ప్రశ్నకు ప్రజలు ఇచ్చిన సమాధానం ఆసక్తిని కలిగిస్తోంది. నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీ మధ్య రేటింగ్ తగ్గడం విశేషం. మోడీ ప్రధానిగా ఉంటే మంచిదని 49 శాతం మంది చెబుతుంటే రాహుల్ ప్రజాదరణ 22.4 శాతానికి పెరిగింది. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిపిన సర్వేతో పోలిస్తే మోడీ ప్రజాదరణ ఆరు పాయింట్లు పడిపోగా రాహుల్‌కు ఎనిమిది పాయింట్లు పెరిగింది.

### షా, యోగికి కూడా

నరేంద్ర మోడీ తర్వాత బీజేపీ తదుపరి ప్రధాని అభ్యర్థిగా ఎవరు ముందుకు వస్తారని అడిగిన ప్రశ్నకు 25 శాతం మంది మోడీకే మద్దతు తెలిపారు. 19 శాతం మంది ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వైపు మొగ్గు చూపారు. రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ 13 శాతం ఓట్లతో తర్వాతి స్థానంలో నిలిచారు. అయితే గత సర్వేలతో పోలిస్తే హెూం మంత్రి అమిత్ షా రేటింగ్ తగ్గింది. గత సంవత్సరం ఆగస్టులో జరిపిన సర్వేలో 29 శాతం మంది అమిత్‌కు ఓటేయగా ఇప్పుడు 25 శాతం మంది మాత్రమే మద్దతు తెలిపారు. ప్రాంతాల వారీగా చూస్తే దక్షిణాదిన అమిత్ షాకు మద్దతు అధికంగా ఉంది. మోడీ వారసుడిగా అమిత్ ఉంటే బాగుంటుందని 31 శాతం మంది అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా చూస్తే ఈ మద్దతు 25 శాతం మాత్రమే ఉంది. మరోవైపు యోగి ప్రజాదరణ కూడా తగ్గుతోంది. గత సంవత్సరం ఆగస్టులో యోగిని 25 శాతం మంది సమర్థించగా ఇప్పుడు 19 శాతం మంది మాత్రమే బలపరుస్తున్నారు.

### హర్యానా కాంగ్రెస్‌దే

త్వరలో జరగబోయే హర్యానా శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిక్యతను చాటుకుంటుందని ఎంఓటీఎన్ సర్వే అంచనా వేసింది. లోక్‌సభకు ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రంలోని పది స్థానాల్లో ఆరింటిని కాంగ్రెస్ గెలుచుకుంటుందని సర్వే చెబుతోంది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ చెరో ఐదు స్థానాలు గెలుచుకున్నాయి.

# శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

## డీఎస్పీ మహేష్ వెల్లడి


**హిందూపురం టౌన్ ఆగస్టు 24. (సూర్య వాస్తవం) :** నూతనంగా హిందూపురం డి.ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించిన కె.వి మహేష్ సంబంధిత ఇన్స్పెక్టర్లతో సబ్ డివిజన్ పరిస్థితులు మరియు లా ఆర్డర్ మరియు క్రింది స్థాయి సిబ్బంది పనితీరు మరియు ఈ మధ్యకాలంలో పత్రికలలో ప్రచురితమైన వార్తలు వాటిపై నిజా నిజాలను క్షుణ్ణంగా సమక్షించారు. హిందూపూర్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కోడికొండ మరియు తూముకుంట చెక్ పోస్ట్ లలో పోలీస్ సిబ్బందికి తోడ్పడే విధంగా అదునాథన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు రంగం సిద్ధం చేస్తున్న పోలీస్ శాఖ దీనివల్ల అక్కడ ఎటువంటి అవకతవకలు జరగకుండా పోలీస్ సిబ్బంది ఇంకా బాగా డ్యూటీ చేయడానికి అవకాశం ఉండే విధంగా చర్యలు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్.పి సీఐ మరియు ఎస్సై లు రెండు చెక్ పోస్ట్ లలో పర్యవేక్షించడం జరిగింది. దీనిపై డి.ఎస్.పి మరియు సీఐ స్పందిస్తూ ఇటీవల ఒక పత్రికలో కోడికొండ చెక్పోస్ట్ వద్ద "వసూళ్ల కోసం బాహాబాహి హైవేపై ఘర్షణకు దిగిన సెబ్ పోలీసులు మరియు ఫారెస్ట్ అధికారులు" అని మరియు 24వ తేదీన "ఖాకీ వనంలో కలుపు మొక్కలు చేతివాటంతో శాఖ పరువు తీస్తున్న పోలీసులు చిలమత్తూరులోనూ ఇదేతతంగం" అని శీర్షికలతో ప్రచురితమైన కథనాలపై పోలీస్ శాఖలోని పై అధికారులు విచారించి ఆ కథనాలు అవాస్తవాలు అని ఈ కథనాలలో ఎలాంటి వాస్తవం లేదని ఇలాంటి అవాస్తవ సంఘటనలు పత్రికలలో ప్రచురించడం వలన పోలీస్ శాఖకు ఉన్న ప్రతిష్టకు భంగం కలిగించేవిగా ఉన్నవి, ఇలాంటి కొన్ని అవాస్తవ కథనాలు ఆరోపణల వల్ల నిజాయితీగా పనిచేసే పోలీసులు యొక్క ఆత్మస్థైర్యం దెబ్బతినే అవకాశం ఉన్నది అని పేర్కొన్నారు. ఏదైనా చట్టవ్యతిరేఖ పనులు పోలీసులు చేసినట్లు అయితే అటువంటి వారి మీద జిల్లా ఎస్పీ వీ.రత్న ఐపీఎస్ విచారణ చేసి కటినమైన చర్యలు తీసుకుంటున్నారు. అవాస్తవ కథనాలు ప్రచురించి పోలీసుశాఖ పరువు ప్రతిష్టకు భంగం కలిగించవద్దని కోరుతున్నానని తెలిపారు.



# తిరుమలలో నీటి లభ్యతపై అపోహలు వద్దు

## - టీటీడీ ఈవో జె.శ్యామలరావు





**తరుమల-సూర్య వాస్తవం :** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె. శ్యామలరావు చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈవో మీడియాతో మాట్లాడుతూ 24-8-2024 నాటికి తిరుమలలో కుమారధార, పసుపుధార, పాపవినాశనం, ఆకాశగంగ మరియు గోగర్భం డ్యామ్‌లలో కలిపి 4,592 లక్షల గ్యాలన్ల నీరు అందుబాటులో ఉంది. తిరుపతి, తిరుమల నీటి అవసరాలకు ఉపయోగపడే తిరుపతిలోని కల్యాణి డ్యాంలో నేటికి 5,608 లక్షల గ్యాలన్ల నీరు అందుబాటులో ఉంది. తిరుపతి, తిరుమలలో ఉన్న నీటిని క్రమ పద్ధతిలో వినియోగించుకోవడం ద్వారా, శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అదనపు నీటి అవసరాలతో సహా 130 రోజుల వరకు (అంటే 31-12-2024 వరకు) సరిపోతుంది. - ఆగస్టు 22న తిరుపతి మున్సిపల్ కమీషనర్ మరియు సోమశిల ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ తో చర్చించడమయినది. తిరుపతి మున్సిపల్ కమిషనర్ కల్యాణి డ్యామ్ నుండి 5 MLD (11 లక్షల గ్యాలన్లు) నీటిని అదనంగా సరఫరా చేయడానికి అంగీకరించారు. తద్వారా అదనంగా మరో నెల రోజులు తిరుమల నీటి అవసరాలు తీరుతాయి. కైలాసగిరి రిజర్వాయర్ నుండి మరో 10 MLD నీరు తిరుపతికి సరఫరా కానుంది. అదేవిధంగా తిరుపతికి నీటి సరఫరాను పెంచడానికి అదనపు పైప్‌లైన్ వేయడానికి టిటిడి రూ.40 కోట్లు మంజూరు చేసింది. టిటిడి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు మొదటి విడతగా రూ. 5.62 కోట్లను విడుదల చేసింది. అదనపు పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను కోరడమైనది. అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 సత్యనారాయణ పాల్గొన్నారు.

## డ్యూటీ విషయంలో రాజీ పడేది లేదు

**- 104 సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి**



**వీరబల్లి, సూర్యవాస్తవం:** 104 సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అదేవిధంగా డ్యూటీ విషయంలో రాజీ పడేది లేదని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ కొండయ్య అన్నారు. శనివారం మట్టి గ్రామంలో 108 సిబ్బందిని ఉండగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ రోగులకు వైద్యం అందించాలని టాబ్లెట్స్ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని టాబ్లెట్స్ అయిపోయిన వెంటనే సంబంధిత డాక్టర్లకు తెలియజేయా లన్నారు. 104, 108 సిబ్బందికి ఏ సమస్యలు ఉన్నా తమకు తెలియజేయాల న్నారు. ఎఫ్‌డిపి కార్యక్రమం జరుగు విధానం గురించి వైద్యాధికారి డాక్టర్ మనీషా యూడిసి సుజిత్ ఎంఎల్‌హెచ్‌పి సుప్రియ, ఏఎన్ఎం జ్యోతి ఎఫ్‌డిపి కోఆర్డినేటర్ రాజు స్వా మి 104 డీఈవో మోహన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాజీ పూల షేక్ మహబూబ్ పీరాను పరామర్శించిన రెడ్యం



**మైదుకూరు, సూర్యవాస్తవం:** మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం సర్వర్ ఖాన్ పేటకు చెందిన నా ఆప్తులు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు హాజీ పూల షేక్ మహబూబ్ పీరా ఆనారోగ్యంతో గృహానికే పరిమితం కావడంతో విషయం తెలిసి వైసీపీ నేత, ఏపీఎస్‌ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఇంటికెళ్లి పరామ ర్శించి ఆరోగ్య స్థితిగతుల గురించి విషయాలను అడిగి తెలు సుకున్నారు. గతంలో జరిగిన విషయాల గురించి చర్చించి గత స్మృతులను నెమర వేసుకున్నారు. మహబూబ్ పేరా త్వరితగతిన కోలుకోవాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.

## వివాహానికి హాజరైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు



**పామిడి రూరల్ (సూర్యవాస్తవం):** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజక వర్గం పామిడి మండలం కట్టకింద పల్లి గ్రామానికి చెందిన మామిడూరు పెన్ను ఓబులేసు ఆహ్వానం మేరకు (యమున. పవన్ కుమార్) లా వివాహ వేడుకలకు పెద్దవడుగూరు మండలం టీటీడీ కళ్యాణ మండపంలో జరుగు వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**పామిడి(సూర్యవాస్తవం):** గుంతకల్లు పట్టణంలోని పరిటాల కళ్యాణ మండ పంలో జరిగిన రామన్న గౌడ్ కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమానికి రామగౌని కుటుంబ సభ్యులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్ యువనాయకులు అనిల్ గౌడ్ తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి. శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశప్ప, ముక్కన్న రామాంజినేయులు, రంగా, గుంతకల్లు పట్టణం, మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో

# గ్రామ సభలు నిర్వహించడం హర్షణీయం

**- నర్రెడ్డి తులసీ రెడ్డి**



**వేంపల్లి (సూర్యవాస్తవం):** ఆగష్టు 23న ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహించడం హర్షణీయ మని నర్రెడ్డి తులసీ రెడ్డి అన్నారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనలో ఇది తొలి అడుగు. ఇంకా చేయ వలసింది చాలా వుందన్నారు. స్థానిక ప్రభుత్వాలు కాంగ్రెస్ మానస ప్రభుత్వాలు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా కాంగ్రెస్ పార్టీ వీటికి రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించిందనీ రాజ్యాంగం లోని 11వ షెడ్యూలు ద్వారా 29 అంశాల మీద గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకు,12 వ షెడ్యూల్ ద్వారా 18 అంశాల మీద పట్టణ స్థానిక ప్రభు త్వాలకు అధికారాలు కల్పించిందన్నారు. రాజ్యాంగంలోని 40 వ,243 జి అధికరణల మేరకు స్థానిక ప్రభుత్వాలు స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వాలుగా పనిచేయుటకు కావల సిన అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వాలన్నారు. దురదృష్ట వశాత్తూ గత వైకాపా ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు నిధులు ఇవ్వకుండా,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను మళ్లించి, సమాంతరంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ లను ఏర్పాటు చేసి స్థానిక ప్రభుత్వాలను నిర్వీర్యం చేసిందనీ ఉత్సవ విగ్రహాలుగా, గారకా యలుగా, 6వ వ్రేలుగా తయారు చేసిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వ హించడం, గ్రామ సభలలో ఉపాధి హామీ పథకం పనులకు ఆమోదం తీసుకోవడం, గ్రామ పంచాయతీలకు రూ.2500 కోట్లు విడుదల చేయడం ముదావహమన్నారు. ఇంకా చేయ వలసింది చాలా వుందనీ 11వ షెడ్యూలు లోని 29 అంశాల మీద గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకు, 12వ షెడ్యూలులోని 18 అంశాల మీద పట్టణ స్థానిక ప్రభు త్వాలకు పూర్తి అధికా రాలు ఇవ్వాలన్నారు. సచివాలయా లను స్థానిక ప్రభుత్వాల పరిధి లోకి తీసుకురావాలి. నిరుపయోగంగా, దరిద్ర కేంద్రా లుగా దర్శన మిస్తున్న సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. గ్రామ పంచాయతీలతో పాటు మండల పరిషత్తు లను, జిల్లా పరిషత్తులను, మున్సి పాలిటీలను, మున్సిపల్ కార్పొరేషన్లను బలోపేతం చేయాలని కోరారు. అప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్యమని ఆయన తెలియజేశారు.

# మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి




**మైదుకూరు, సూర్యవాస్తవం:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరులో ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి నారాయణ రెడ్డి అధ్యక్షతన కళాశాల ప్రాంగణంలో స్థానీయ మొక్కలను నాటడం ఎంతో ఆనంద దాయకమని, కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ విజయ వాడ సూచన మేరకు కళాశాలలో స్థానియం గా పెరిగేటు వంటి మొక్కలైన వేప, కలబంద, సీతాఫలం, చింత, కానుగ, ఎర్రచందనం, నీలగిరి, జామాయిల్, జామా వంటి ఔషధ మరియు స్థానియ మొక్కలను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వృక్ష శాస్త్ర విద్యార్థులు బి నవీన్ అన్సార్ భాష సుజిత సౌజన్య సుమిత్ర, స్వరూప తదితర ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యా పకులు మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్క ఎన్ఎస్ఎస్ వాలంటీర్ తమ బాధ్యతగా భావించాలని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను అడాప్ట్ చేసుకొని అవి బాగా పెరిగేంతవరకు తమ బాధ్యతగా భావించాలని, నీరు పోయటం పశువుల బారు నుండి రక్షించటం చేయాలని విద్యార్థులకు సూచించారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం లోనూ, ఆక్సిజన్ సమతు ల్యతలో ఉంచటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయి కనుక, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, శుభకార్యాలు వంటి ప్రత్యే క దినాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారి రెడ్డి, డాక్టర్ సి నరసింహారావు డాక్టర్ ఎస్ నవనీ శ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, చిన్న రాయుడు, నాన్ టీచింగ్ సిబ్బంది అయిన చెంద్రాయుడు, శివ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌కు వీధి దీపాల బహూకరణ



**అనంతపురం వైద్యం, (సూర్య వాస్తవం):** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి వీధి దీపాలు బహూకరించారు. మెడికల్ కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు, రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీధి దీపాలు బహుకరించా లని ఆస్పత్రి అధికారులు కోరారు. దీనిపై స్పందించిన మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి వీధి దీపాలను ఆస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలతకు శనివారం అందజేశారు. అందుకు వారికి ఆర్.ఎం.ఓ హేమలత కృతజ్ఞతలు తెలిపారు. కాగా వీధి దీపాలను ఆస్పత్రి ఆవరణలోని ముఖ్యమైన ప్రదేశాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు సస్పెన్షన్

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ వి.రత్న**



**సత్యసాయి జిల్లా (సూర్య వాస్తవం):** శ్రీ సత్యసాయి జిల్లా అగలి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ వి.రత్న ఉత్తర్వులు జారీ చేశారు. జప్తు చేసిన బైక్‌లను మెకానిక్ షాప్ షెడ్డు వద్దకు తీసుకెళ్లి విడిభా గాల ను మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఓ మీడియా వైరల్ అయిన విషయం విదితమే. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎస్పీ రత్న ప్రాథ మిక విచారణ జరిపించి హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. ఎస్పీ రత్న తక్షణ చొరవపై జిల్లా ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## ప్రతి పని నాణ్యతగా.. నిర్దిష్ట గడువులోగా జరగాలి

**- పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- ఉపాధి హామీ పథకం కింద అన్ని మండలాలకు నిధులు**

**అనంతపురం (సూర్య వాస్తవం):** నియోజకవర్గంలో జరిగే ప్రతి పని నాణ్యతగా ఉండాలని.. అలాగే నిర్దిష్ట గడువులోగా జరిగేలా చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం లోని కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణా నికి మండలాల వారిగా నిధులు విడుదలైనట్టు సునీత వివరిం చారు. ఇందులో ఆత్మకూరుకు 2.50కోట్లు, అనంతపురం రూరల్ కి 5కోట్ల, 10లక్షలు, రాప్తాడుకు 2కోట్లు, కనగానపల్లికి 3కోట్లు, రామగిరికి 3కోట్లు, చెన్నేకొత్తపల్లికి 3కోట్లు నిధులు విడుదలయ్యా యన్నారు. అలాగే రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో 1.80కోట్లు అదనంగా నిధులు మంజూరైనట్టు వివరించారు. మొత్తం 20కోట్ల, 40లక్షలతో వచ్చేనెల నుంచి పనులు ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఇప్పటికే గ్రామాల వారిగా ఎక్కడెక్కడ అవసరం ఉందన్నది గుర్తించామని సునీత వివరించారు. ఈ పనుల ద్వారా గ్రామాల్లో రోడ్ల సమస్య తీరే అవకాశం ఉందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయని.. కనీసం నిధులు కేటాయించకుండా పాలన సాగించారని సునీత విమర్శలు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే ఉపాధి హామీ పథకం కింద రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ పనులన్నీ నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంతే కాకుండా నిర్ణీత కాల వ్యవధిలోనే పూర్తీఅయ్యేలా చూసుకోవాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేదని ఆమె స్పష్టం చేశారు.....

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై కమిటీ సమావేశం

**అనంతపురం వైద్యం, సూర్యవాస్తవం**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం డిఎం అండ్ హెచ్ఓఈబి దేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ మాట్లాడుతూగర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పైన వైద్య ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదే విధంగా ప్రయివేటు ఆసుపత్రులు తమ ఆసు పత్రులలో గర్భవతిగా గుర్తించి నమోదు చేసుకున్న వారికి తప్ప నిసరిగా నమోదు కార్డును అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాము ఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణు లకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించా లన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసిపిఎన్ డిటి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని, స్కాన్ సెంటర్ను సీజ్ చేయడం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర అధికారులు ఈ చట్టం అమలు తీరుపై వారి




అభిప్రాయాలు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఏఎన్ ఎం, ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షలు నేరమని, ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమేనని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వివిధ అను బంధ శాఖ లు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవి కుమార్, ఏపీఆర్ఓ హరినాథ నాయక్, ప్రోగ్రాం అధికారులు, డిఐఓ డా. యుగంధర్, డా.సుజాత డా.రవి శంకర్, డా.నారాయణ స్వామి, డా.అనుపమ జేమ్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరినాథ్, రెడ్స్ సంస్థ భానుజా, డెమో త్యాగరాజు, గంగాధర్, సుబ్రమణ్యం, వేణు, వెంకటేష్, కిరణ్, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి పాల్గొన్నారు.


## రోడ్డుకు పక్కన గుంతలు..

**- ఇబ్బందిపడుతున్న ప్రజలు**



**గుత్తి, (సూర్య వాస్తవం):** గుత్తి పట్టణంలో ప్రైవేట్ కేబుల్స్ నెట్వర్క్ ఏర్పాటు కోసం రోడ్డుకు ఇరువైపులా గుంతలు తవ్వడంతో విద్యార్థులు, వాహన దారులు, వికలాంగులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో గాంధీ చౌక్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు పక్కన గుంతలు తవ్వి అలాగే వదిలేయడంతో రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతు న్నాయి. ప్రైవేట్ కేబుల్స్ నెట్వర్క్కు సంబంధించిన పైపులను కూడ బయటికి వదలడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం




**పామిడి రూరల్ (సూర్య వాస్తవం):** రిలయన్స్ ఫౌండేషన్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పామిడి మండలం. జి.కొట్టాల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషా కిరణ్. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భకోశవ్యాధులతో బాధపడుతున్న సుమారుగా 25 పశు వులకు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న 150 పశువులకు చికిత్స, వివిధ వ్యాధి రోగ నివారణ టీకాలు వేసి వాటికి అవసరమగు చికిత్సలు మరియు వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉష కిరణ్. ఏ హెచ్ఏలు, హరినాథ రెడ్డి, శివ శంకర్, పద్మజ, గోపాలమిత్ర మరియు సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ ప్రకాష్, జిల్లా ప్రతినిధి గిరిబాబు పాల్గొన్నారు.

## వీఆర్ఏ కదిరప్పకు నివాళి



**పామిడి రూరల్(సూర్య వాస్తవం):** మండల పరిధిలో ఉన్నటువంటి కత్రిమల వీ.ఆర్.ఏ కదిరప్ప అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి, నిజాం ఆధ్వర్యంలో కదిరప్ప స్వగృ హానికి వెళ్లి నివాళులర్పించారు. డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ కదిరప్ప తహశీల్దార్ కార్యాలయం డ్యూటీలో ఉన్నప్పుడు కుటుంబం కంటే ఎక్కువ పని చేశారని అందరి మనసు దోచుకున్నాడు. ఈయన సేవలు మరలేనివని తెలియ జేశారు. కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి త్వరలో న్యాయం జరుగు తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నార్పల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సాగర్

**నార్పల, సూర్య వాస్తవం:** నార్పల మండల ఎస్ఐగా శనివారం సాగర్ బాధ్యతలు స్వీకరించారు. నార్పల ఎస్ఐగా విధులు నిర్వహి స్తున్నటువంటి రాజశేఖర్ రెడ్డి బదిలీపై విఆర్కు వెళ్లగా తాడిపత్రి రూరల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సాగర్ బదిలీల్లో భాగంగా నార్పల ఎస్ఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహచర సిబ్బంది గ్రామ ప్రజల సహ కారంతో మండలంలో



శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూస్తానని మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నూతన ఎస్ఐకి స్థానిక సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఎస్ఐ సాగర్ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలిసిన గూగూడు కుల్లాయి స్వామి, ఆంజనేయ స్వాములను దర్శనం చేసుకున్నారు. ఎస్ఐ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమశేఖర రెడ్డికి ఘన సన్మానం



**హిందూపురం టౌన్, (సూర్యవాస్తవం):** భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగాభారతీయకిసాన్ యూనియన్ (ఎ)కార్యాలయం ఢిల్లీలో ఏకగ్రీవంగా ఎంఎం ముస్తాక్ వాజీద్ అలీ జాతీయ ప్రధాన కార్యదర్శి సౌత్ ఇండియా ఇన్చార్జ్ చౌదరి రిషిపాల్ అంబావత్ జాతీయ అధ్యక్షుడు ఎన్నికచేశారు ఎన్నికైన సోమశేఖర రెడ్డి నిప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ అధ్యక్షతన జామియా ఈద్గా సర్కిల్ సబ్ రిజిస్టార్ కార్యాల యం దగ్గర భారీగా సన్మానించారు. సోమశేఖర్ రెడ్డి వారికి ధన్య వాదాలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రైతుల సమస్యలపై శ్రద్ధ వహించి వారి సమస్యలకు పరిష్కారం దిశగా ఉద్యమిస్తానని ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కుల పోరాటంలో అహర్నిశలు పాటు పడుతానని హామీఇచ్చారు. త్వరలో రాష్ట్ర మంతటా రైతుల సమ స్యలపై పర్యటించి జిల్లా మండల కమిటీ ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బాలాజీ మనోహర్ న్యాయవాది శివశంకర్ బహుజన సమాజ్ పార్టీ నాయ కులు శ్రీరాములు అమానుల్లా జహూర్ అజమతుల్లా ఖాన్.ఉదయ్ కుమార్ లైఫ్ వరల్డ్ సీపీఐ వినోద్ రియల్ ఎస్టేట్ సభ్యులు అదెప్ప ఫైరోజ్. రఫీక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పీడీఎస్యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి



**అనంతపురం (సూర్యవాస్తవం):** సెప్టెంబర్ 2,3,4,5 తేదీలలో అనంతపురం నగరంలో జరుగు పీడీఎస్యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను, జనరల్ కౌన్సిల్ను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక అనంతపురం పట్టణంలో ఎస్ కె యూనివర్సిటీ ముఖ ద్వారం ముందు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించు కోవడం కోసం అనంతపురం నగరంలో రాష్ట్ర క్లాసులు మరియు జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వ విద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలు అభివృద్ధి కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ ద్వారా గత ప్రభుత్వం 18 వేల ప్రాథమిక పాఠశాల మూసివేశారు. దానికి సంబంధించి 84,85,117 జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా అనంతపురం నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు, జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్, టౌన్ అధ్యక్షులు బండారు శంకర్ యూనివర్సిటీ నాయకులు రాఘువేంద్ర, అభి, ఆంజనేయులు మొదలైన వారు పాల్గొన్నారు.



## నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్

**అనంతపురం, సూర్యవాస్తవం:** కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామంలో శనివారం అధిక వర్షపాతం వల్ల చంద్రశేఖర్ అనే రైతుకు చెందిన 5 ఎకరాలలో సాగుచేసిన టమోటా, కర్బూజా పంటలు పూర్తిగా నష్టపోగా, నష్ట పోయిన పంటలను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పరిశీలిం చారు. ఈ సందర్భంగా రైతులతో పంట నష్టం వివరాలను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లా డుతూ అధిక వర్షపాతం వల్ల నష్టపోయిన పంట లకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందిం చేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ప్రాథమిక నష్టం అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, ఎడిఎ యల్లప్ప, తహసీల్దార్ భాస్కర్, ఏఓ జగదీష్ పాల్గొన్నారు.

## సొంత బంధువులు, నాయకులు అవినీతి ఎమ్మెల్యేకు కనబడలేదా

**- మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి**

**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** స్వంత బంధువులు, నాయకులు అవినీతి ఎమ్మెల్యేకు కనిపీయడం లేదా అని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరు లతో



మాట్లాడుతూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, టిడిపి నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక రేషన్ బియ్యం మాఫియా నిర్మూలనకై ప్రమాణం చేయించాలన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారం చేపట్టిన రెండు నెలలలోనే అరాచక పాలన మొదలైందని విమర్శించారు. కామనూరు గ్రామంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి సోదరుని కుమారుడు టిప్పర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, గతంలో వైసిపి నేతలు కొంతమంది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించిన నేపథ్యంలో తమపై ఇసుక మాఫియా అది విమర్శించిన టిడిపి నాయకులు టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుకను తరలించడం విడ్డూరంగా వుందన్నారు. అలాగే వైసిపి పాలనలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నా రని గగ్గోలు పెట్టిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పురపాలక సంఘం పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ జంబాపురం లక్ష్మి దేవి భర్త జంబాపురం రామాంజనేయరెడ్డి రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయాలపై సమాధానం చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే సుమారు 120 మంది రేషన్ డీలర్లను తొలగించి టిడిపి నాయకులకు కట్టబెట్టారని విమర్శిం చారు. వారందరినీ పిలిపించి అక్రమంగా రేషన్ బియ్యం తరలించ కుండా ప్రజలకు చేరేలా వారితో ప్రమాణం చేయించాలని సూచించారు. అలాగే అక్రమ ఇసుక తరలింపు పై టిడిపికి చెందిన నాయకులతో ప్రమాణం చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు జిలాని అనిల్ కుమార్ వైసీపీ నాయకులు పోసా భాస్కర్, భాష లు పాల్గొన్నారు.

# 26న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు

**అనంతపురం, సూర్యవాస్తవం:** ప్రతి సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురికి రూ.72 వేల జరిమానా

**- సీఐ యు.లక్ష్మయ్య**



**బంగారుపాలెం, సూర్యవాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడు గురికి ఒక్కొక్కరికి పది వేల రూపాయలు చొప్పున, మొత్తం ఏడుగురికి 70 వేలు జరిమానా, ఓపెన్ డ్రింక్ ఇద్దరికి ఒక్కొక్కరికి వెయ్యి రూపా యలు చొప్పున ఇద్దరికీ 2000 మొత్తం 72 వేల రూపాయలు సీఐ యు.లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిమానా విధించారు.

# వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్ట

**- పాల్గొన్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**



**పామిడి (సూర్యవాస్తవం):** గుంతకల్లు మండలం ములకలపెంట. గ్రామం శనివారం నూతనంగా ప్రతిష్టించిన వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వాల్మీకి సోదరులు జితేంద్ర గౌడ్ కూ అపూర్వ స్వాగతం పలకడం జరిగింది. జితేంద్ర గౌడ్ ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి పూజ కార్యక్రమం లో పాల్గొని దర్శించుకోవడం జరిగింది.అనంతరం ములకలపెంట గ్రామం, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన వాల్మీకి సోదరులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేశప్ప శివయ్య నాగరాజు ములకలపెంట గ్రామం గుంతకల్లు మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**- 1 టౌన్ సీఐ రామకృష్ణారెడ్డి**



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని 1 టౌన్ సీఐగా రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన వన్ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్య క్రమాలు నిర్వహించిన వారిని ఉపేక్షించేది లేదని వివరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న శ్రీకాంత్ యాదవ్‌ను అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా, కమలాపురంలో సిఐగా పని చేస్తున్న రామకృష్ణారెడ్డి సాధారణ బదిలీలో భాగంగా ప్రొద్దుటూరుకు బదిలీపై వచ్చారు.

# శ్రీ వెంకయ్య స్వామి సన్నిధిలో పంతగాని



**రైల్వేకోడూరు,సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీవెంకయ్య స్వామి వారి ఆరాధన ఉత్సవాలు సందర్భం గా శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు, తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ శ్రీ వెంకయ్య స్వామి మందిరమునకు హాజరై స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం, ఆయనకు కమిటీ సభ్యులు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరిం చారు. అలాగే ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కస్తూరి దినేష్ నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ ఏటీఎంల దొంగలు

**- పట్టుబడిన వారంతా అంతర్రాష్ట్ర హర్యానా దొంగల ముఠా**

**అనంతపురం క్రైం (సూర్యవాస్తవం):** ఏటీఎం దొంగల ఐదుగురి హర్యానా ముఠా సభ్యులను సంయుక్తంగా అరెస్టు చేసిన అనంతపురం సి.సి.ఎస్, నాల్గవ పట్టణ పోలీసులు ఒక లారీ, చోరీలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, 5- సెల్ ఫోన్లు, రూ. 2 లక్షల నగదు, మూడు ఇనుప రాడ్లు, ఒక బాకు, కారం పొడి ప్యాకెట్, శానిటైజర్ స్ప్రే బాటిల్, పయింట్ స్ప్రేల స్వాధీనం చేసుకున్నారు. నాలుగు ఏటిఎం కేంద్రాల్లోని చోరీలు చేదించారు. ఇవేకాకుండా తెలంగాణ, ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో పలు ఏటిఎం చోరీలకు పాల్పడిన వైనం...పరారీలో ఉన్న ముఠా సభ్యుల కోసం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్పీ జగదీష్ మీడియాకు వివరాలు వెల్లడించారు

**ముఠా సభ్యుల అరెస్టు వివరాలు :**

1.రాబిన్ వయస్సలు సం౦.లు, అలీమియో గ్రామం, సుహ్ జిల్లా, హర్యానా రాష్ట్రం

2.సలీం, వయస్సు 30 సం.లు, ఘసేరా గ్రామం, సుహ్ జిల్లా, హర్యానా రాష్ట్రం

3. హుక్మాఖాన్, వయస్సు 32 సం.లు, రోజ్ కామియో గ్రామం, సుహ్ జిల్లా, హర్యానా రాష్ట్రం

4. మజీద్, వయస్సు 35 సం.లు, ఆల్ గని గ్రామం, భరత్ పుర జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం

5. షాకీర్, వయస్సు 40 సం.లు, అలీమియో గ్రామం, సుహ్ జిల్లా, హర్యానా రాష్ట్రం




**పరారీలో ఉన్న ముఠా సభ్యుల వివరాలు:**

1) వసీం, 2) సద్దాం, 3) టౌసిఫ్, 4) రాహుల్, 5) హర్షద్
6) వారీష్, 7) అతావుల్ల

**స్వాధీనం చేసుకున్నవి**

ఒక లారీ, చోరీలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, 5- సెల్ ఫోన్లు, రూ. 2 లక్షల నగదు, మూడు ఇనుప రాడ్లు, ఒక బాకు, కారం పొడి ప్యాకెట్, శానిటైజర్ స్ప్రే బాటిల్‌ళ్లు స్వాధీనం చేసుకున్నారు.

**డీజీపీ అభినందనలు**యితాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురం నాల్గవ పట్టణ ఇన్‌స్పెక్టర్ కె. సాయినాథ్, సిసిఎస్ సిసిఐ ఇస్మాయిల్ బృందాన్ని డీజీపీ ద్వారకా తిరుమల రావు అభినందించారు. ఈ క్రమంలో డీఎస్పీ టీవీవీ ప్రతాప్ ఆధ్వర్యంలో సీఐలు సాయినాథ్, ప్రతాప్ రెడ్డి, ఇస్మాయిల్, శ్రీధర్, శివరాముడు, షేక్ జాకీర్ ఎస్ఐలు నాగమధు, గౌస్ బాషా, రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్లు శివయ్య మల్లికార్జున, నాగరాజు... కానిస్టేబుళ్లు రంజిత్, దాస్, ఆసిఫ్, ప్రసాద్, అనిల్, ఫరూక్, బాలు, ఓబులేసు, వెంకటరమణ సేవలను ప్రశంసించారు.




# ఎడిఫై వరల్డ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**- ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యాయత్నం**
**- ఆలస్యంగా వెలుగులోకి తెచ్చిన విద్యార్థి సంఘాల నాయకులు**

**అనంతపురం, సూర్యవాస్తవం :** బుక్కరాయసముద్రం మండలం, వడియం పేట, హైవే సమీపన గల ఎడిఫై వరల్డ్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువు తున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకొనే ప్రయత్నం చేసుకోవడం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. కార్పొరేట్ విద్యాసంస్థల్లో సంవత్సరానికి 1,90,000 రూపాయలు ఫీజులు కడుతూ చదువుకోవడానికి స్కూలు పంపిస్తే ఏమాత్రం బాధ్యత లేకుండా ధనార్జన ధ్యేయంగా పిల్లల ప్రాణాలు లెక్కచేయకుండా పిల్లల్ని ఇబ్బంది పెడుతున్నారని ఏపీ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మధు ప్రసాద్,




అప్పా టీం జిల్లా అధ్యక్షులు మద్దెల చెరువు వెంకీ, వన్నూరు స్వామి తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ రూల్స్‌ను పాటించకుండా లక్షల రూపాయలను ఫీజులు ఎలా తీసుకుంటున్నారని, విద్యా హక్కు చట్టం ప్రకారం నియమ నిబంధనలను పాటించకుండా ఫీజు డిక్లరేషన్, ఫ్యాకల్టీ డిక్లరేషన్ బోర్డ్, బిల్డింగ్ అప్రూవల్, ఫైర్ అప్రోవల్, టీచింగ్ అండ్ నాట్ టీచింగ్ స్టాఫ్ క్వాలి ఫికేషన్ గవర్నమెంట్ రికగ్నిషన్ లేకుండా ఎలా విద్యాసంస్థలు నడుపుతారని ఉన్నత విద్యా శాఖ అధికారులు స్పందించి ఇలాంటి స్కూలును సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అక్కడ ఉన్న ఇద్దరు పిల్లల పేరెంట్స్ మాట్లాడుతూ పిల్లలకు ఫుడ్డు, బెడ్డు, హాట్ వాటర్, ఏసీ రూమ్స్ అని చెప్పి లక్షల రూపాయలు డబ్బులు కట్టించుకున్నారని ఇక్కడ కనీస సౌకర్యాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి స్కూల్స్ ను వెంటనే సీజ్ చేయాలని వారు తెలిపారు.

# కుప్పం రైతులు పండించే ఉద్యాన పంటలు విదేశాలకు ఎగుమతి

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**
**- ఉద్యాన పంటలపై అవగాహనతోనే లాభాల బాట**
**- జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ డి.మధుసూదన్ రెడ్డి**





**శాంతిపురం, సూర్యవాస్తవం :** కుప్పం నియోజకవర్గ పరిధిలో రైతులు పండించే నాణ్యమైన ఉద్యాన పంటలను భవిష్యత్తులో విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆయన శాంతిపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యాన పంట రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 8 సార్లు శాసనసభ్యుడుగా గెలిచి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా కుప్పం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ఈ నియోజకవర్గానికి ఎంతో రుణపడి ఉన్నారని అన్నారు. ఇతర ఏ జిల్లాకు అంత అదృష్టం దక్కలేదని అందులోను కుప్పం నియోజకవర్గంలో మీలాంటి మనసున్న ప్రజల చంద్రబాబును ఎన్నుకోవడం వల్ల మంచి ముఖ్యమంత్రి నాయకత్వం లో పనిచేసే అవకాశం తనకు దక్కిందని ఎమ్మెల్సీ అన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో కుప్పం నియోజక వర్గం ముఖ్యమంత్రి చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. శాంతిపురం రామ కుప్పం మండలాల పరిధిలో విమానాశ్రయ ఏర్పాటుతో ఇక్కడ పండించే పంటలను విదేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉందన్నారు. ఆరోజు త్వరగా రావాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన, వ్యవసాయ పంటలలో డ్రిప్, స్ప్రింక్లర్ల ప్రాధాన్యత, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలిపారు.

బిందు సేద్యం పరికరాలను 5 ఎకరాల లోపు ఉన్న చిన్న , సన్న కారు రైతులకు 90 శాతంతో ఒక్కో రైతుకు గరిష్ఠంగా 2.18 లక్షల రాయితీ. 5-10 ఎకరాల లోపు రైతులకు 70 శాతంతో ఒక్కో రైతుకు గరిష్ఠంగా 3.46 లక్షల రాయితీ ఇస్తున్నారని అన్నారు.

శాంతిపురం మండలంలోని రైతులందరూ సెప్టెంబరు మొదటి వారం లోపు దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో కచ్చితంగా వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా ఈ ఆర్థిక సంవ త్సరానికి సంబంధించిన డ్రిప్, స్ప్రింక్లర్, ఇరిగేషన్‌కు సంబం ధించిన రాయితీ గోడపత్రికను ఎనర్జీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఉద్యాన శాఖ ద్వారా శాశ్వత పందిళ్ళు వేసిన వారికి ఎకరాకు ఒక లక్ష రూపాయిలు, ప్యాక్ హౌస్ కొరకు 2 లక్షల రూపాయలు, ఫార్మ్ పాండ్(వ్యక్తిగత నీటి కుంటలు)కి రూ. 75000 పూలు, మల్చింగ్ వేసుకున్న వారికి ఎకరాకు రూ.16000 సబ్సిడీ పండ్ల తోటలు వేసుకున్న వారికి 16000 రూపాయలు, పవర్ టిల్లర్లు, తైవాన్ స్ప్రేయేర్లకు 40 శాతం రాయితీ టమోటా, వంగ, బీర, కాకర నారుకు రాయితీలు ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ మాట్లాడుతూ రైతులు వేసుకున్న పంటలను తప్ప కుండా ఇ- పంట లో నమోదు చేసుకోవాలని ఇ-పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ మొదలగు పథకాలు వర్తిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో పాటు, కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మునిరత్నం, శాంతి పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాష్యం విశ్వనాథ నాయుడు, గుంజార్లపల్లి సర్పంచ్ ఇ.విజయ రామ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ అధికారులు ఉద్యాన ఉపసంచాలకులు కోటేశ్వరరావు, వ్యవసాయ ఉప సంచాలకులు అన్నపూర్ణ దేవి మండల ఉద్యాన అధి కారిణి డింపు ప్రియశ్రీ, వింధ్య, వ్యవసాయ అధికారి పద్మజ, గ్రామ ఉద్యాన సహాయకులు ఎస్ మనోజ్ కుమార్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, మండలంలోని రైతులు పాల్గొన్నారు.

సూర్య వాస్తవం



# ప్రజల ఆరోగ్య సంరక్షణకే ప్రత్యేక నేత్ర వైద్యశిబిరం

**- కుప్పం ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన నేత సీఎం చంద్రబాబు**
**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



**శాంతిపురం, సూర్యవాస్తవం :** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు టిడిపి కుప్పం నియోజక వర్గం సమన్వయ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. శాంతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో కంటి రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆప్యాయంగా పలకరిస్తూ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కుప్పం నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాలను పెంచిన నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని కొనియాడారు. 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్య మంత్రిని చేసిన కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం చంద్రబాబు తీర్చుకుంటారన్నారు. గతంలో కుప్పం నియోజకవర్గ రైతులకు పాడి ఆవులు ఇస్తే అందరూ హేళన చేశారని ఇప్పుడు జిల్లాలో పాల ఉత్పత్తిలో కుప్పం ప్రథమ స్థానంలో ఉందన్నారు. కుప్పం లాంటి మారుమూల గ్రామంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఏకైక నాయ కుడు నారా చంద్రబాబునాయుడన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని వైద్య సేవలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కుప్పం నియోజక వర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం, శాంతిపురం టిడిపి అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, నేతలు సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, జి.రమేష్, ఎల్ మురుగన్,వైద్యులు హరినాథ్ రెడ్డి, వంశీకృష్ణ, ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు, కంటి రోగులు పాల్గొన్నారు.





# గత ఐదేళ్లలో దగాపడ్డ రైతాంగాన్ని ఆదుకుంటాం

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**
**- ఉద్యాన పంటల రైతులకు అన్ని విధాల ప్రభుత్వ సహకారం**
**- జిల్లా ఉధ్యాన అధికారి డాక్టర్ డి.మధుసూదన్ రెడ్డి**



**రామకుప్పం, సూర్యవాస్తవం :** సాంప్రదాయ పంటలకు పరిమిత మైన కుప్పం రైతులకు 90 శాతం బిందు సేద్య పరికరాలతో సబ్సిడీ రూపంలో అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని కుప్పం నియోజక వర్గ సమన్వయకర్త తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శని వారం అయినా రామకుప్పం మండలంలోని చెల్దిగాని పల్లి ఉద్యాన రైతుల పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ సాగులో బిందు సేద్యం, వాటి ప్రాధాన్యత, ఈ పంట నమోదు పై జరిగిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సదస్సుకు విచ్చేసిన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతాంగాన్ని ఆదుకునే అవగాహన సదస్సులు, సంక్షేమ పథకాల గురించి ఒకరోజు కూడా చర్చించిన పాపాన పోలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెన్ను ముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కుదేల య్యేలా చేశారని విమర్శించారు. కుప్పం నియోజక వర్గంలో ముఖ్యమంత్రిగా నాలుగు సార్లు తనని గెలిపించి ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా చేసిన ప్రజలకు అనునిత్యం ఏదో ఒకటి చేయాలన్న తపన నారా చంద్ర బాబునాయుడుకి ఉందని చెప్పారు. ఇందులో భాగంగానే బిందు సేద్య పరికరాలతో మొట్టమొదటి సారి ప్రయోగాత్మకంగా ఇజ్రాయిల్ నమూనా సాగును కుప్పం రైతులతోఉద్యాన పంటల ద్వారా నిర్వ హించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. తొలిసారి బిందు సేద్య పరికరాల ద్వారా చెల్దిగాని పల్లి రైతులతో చేయించి ఆ గ్రామాన్ని ప్రపంచ పటంలో చంద్రబాబు చూపెట్టార న్నారు. స్వయంకృషితో రైతు సంఘం ఏర్పాటు చేసుకొని విజయవంతంగా నడుపుతూ పరిశ్రమను స్థాపించే దిశగా ఎదిగిన చెల్దిగానిపల్లి రైతులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కుప్పం నియోజకవర్గం లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యాన పంట రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. గతంలో పాడి రైతుల కోసం గోకులం షెడ్లను ఏర్పాటు చేసి మండలానికి 50 కేటాయించారని తెలిపారు. వాటిని ఇప్పుడు మండలానికి 500 షెడ్లుగా పెంచి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ గోకులం షెడ్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సానుకూలంగా స్పందించి సమాధానం ఇచ్చారు. గత కొన్నేళ్లుగా ఇజ్రాయిల్ పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయని వాటిని సద్వినియోగంలోకి తీసుకు రావాలని ఎమ్మెల్సీని రైతుల కోరగా అందుకు ఆయన వాటిని విలువ కట్టి రైతులకు అందించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీటి సరఫరాకు కృషి చేయాలని రైతుల కోరారు. అందుకు ఎమ్మెల్సీ స్పందిస్తూ దీనిపై ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేశారని రానున్న సంవత్సర కాలంలోపు పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నేతలు, జిల్లా అధికారులతో కలిసి ఉద్యాన శాఖ అందిస్తున్న సంక్షేమ పథకాల రాయితీ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయన చెల్దిగానిపల్లి పరస్పర రైతు సహాయ సహకార సం ఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించిన ఉద్యాన పంటల శీతలీకరణ కేంద్రాన్ని పరిశీలించారు మూడున్నర కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ శీతలీకరణ కేంద్ర నిర్మాణం, నాణ్యత బాగున్నాయని కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు ఉమాపతి, లక్ష్మీపతిలను అభినందించారు. అంతకుముందు జిల్లా ఉద్యాన శాఖ అధికారి డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 1996 తర్వాత కుప్పం నియోజకవర్గంలో బిందు సేద్య పరికరాల విప్లవం మొదలైందని దాదాపు ఒకటిన్నర సంవత్సరం పాటు కేవలం రెండు హెక్టార్లకు మాత్రమే డ్రిప్ పరికరాలను అందించే ప్రయత్నం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయ సహకారాలతో రైతులు బిందు సేద్యానికి అలవాటు చెల్దిగానిపల్లి రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయి గ్రాండ్ రూపంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి నిధులు కేటాయిం చడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సీతలీకరణ కేంద్రం సన్న చిన్న కారు రైతులకు ఉపయుక్తంగా ఉం టుందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా అనేక పథకాలు రైతులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మామిడి రైతులకు రానున్న కాలంలో రెండు కోట్ల ప్యాకింగ్ కవర్లను రాయితీ రూపంలో అందజేస్తామన్నారు. రైతుల అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా ఉద్యాన శాఖ అధికారి సానుకూలంగా సమాధానం ఇస్తూ వారికి సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా పలు రైతులు తమకు ప్రభుత్వ పథకాల గురించి అధికారులు చెప్పడం లేదని ఫిర్యాదు చేయగా ఇకపై అలాంటివి జరగదని రైతులకు అందుబాటులో అధికారులు ఉంటారని స్పష్టం చేశారు. రైతులకు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసు కోవాలనుకుంటే స్థానిక ఉద్యాన శాఖ అధికారిని కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల టిడిపి అధ్యక్షులు ఏ ఆనంద్ రెడ్డి ఉపాధ్యక్షులు కే చిన్నికృష్ణ, నేతలు ఏ. శ్రీనివాసులు రెడ్డి, చలపతి, నాగభూషణం, సీతాపతి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి మురళీకృష్ణ, నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారిని డింపు ప్రియ శ్రీ, కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు నర్సిరెడ్డి, బిందు సేద్య పరికరాల ప్రతినిధులు, పాల్గొన్నారు.




# 26వ న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, సూర్య వాస్తవం ప్రతినిధి:**

ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# బిల్లులు లేని బంగారం భారీగా పట్టివేత

**కడప బ్యూరో, సూర్యవాస్తవం :** కడపలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి బిల్లులు లేని 1.560 కేజీల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఎస్సై అమర్నాథరెడ్డి సిబ్బంది తో కలిసి రెండవ గాంధీ బొమ్మ వద్ద వాహన తనిఖీలు నిర్వహించామన్నారు. ఓ వ్యక్తి బైక్ మీద వెళుతూ ఉండగా అనుమానంతో అతడిని తనిఖీ చేశామని, అతని వద్ద బంగారు బిస్కెట్ల కడ్డీలు లభ్యం అయ్యాయని చెప్పారు.

# అక్రమ కట్టడాలు కట్టేందుకు ఎందుకు పర్మిషన్లు



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** అక్రమ కట్టడాలు కట్టేందుకు ఎందుకు పర్మిషన్లు ఇస్తారని తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈ. వి.సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అనుమతులు లేని భవన నిర్మాణాలకు లక్షల మొత్తంలో లంచాలు తీసుకోని అనుమ తులు ఇప్పించిన అప్పటి ఎమ్మెల్యే, ఇప్పటి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారురెడ్డి లేనని తెలిపారు. మున్సిపాలిటీలో ఇంత వరకు మునిరత్నం అంత అవినీతిపరుడు లేడు, రాడన్నారు. ఒకవైపు ప్రొద్దుటూరులో ట్రాఫిక్ సమస్య జటిలమవుతుంటే ఇలాంటి అక్రమ కట్టడాలు కట్టేందుకు ఎందుకు పర్మిషన్లు ఇస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్, మున్సివల్ కమిషనర్ స్పందించి ఈ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు ఛైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు నల్లబోతుల నాగరాజు, బిజేపి పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు, నాయకులు నరసింహ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


# ఒక నిరుపేద ఉద్యోగి కుమార్తె వివాహానికి తాళిబొట్టు వితరణ



**తవణంపల్లి, సూర్యవాస్తవం:** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంలోని అరగొండ గ్రామపంచాయతీలో అపోలో గ్రూప్స్ చైర్మన్ పద్మ విభూషణ్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి నెలకొల్పిన అపోలో సంపూర్ణ ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న ఒక నిరుపేద ఉద్యోగి కుమార్తె వివాహానికి అపోలో గ్రూప్ చైర్మన్ పద్మ విభూషణ్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి తాళిబొట్టు సహాయంగా అందించారు. అరగొండ అపోలో టోటల్ హెల్త్ జ్యూట్ విభాగంలో పనిచేస్తున్న విజయ్ కుమారి కుమార్తె భవ్య శ్రీ వివాహానికి తమ వంతు సాయంగా అపోలో గ్రూప్ చైర్మన్ సుమారు 40,000 వేల రూపాయల విలువగల తాళిబొట్టును సాయంగా ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అరగొండ మాజీ సర్పంచ్ రాజేశ్వరమ్మ, టోటల్ హెల్త్ సిఓఓ రాంబాబు చేతుల మీదుగా ఆ నవ దంపతులకు తాళిబొట్టును అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ తమ కంపెనీలో పని చేస్తున్న నిరు పేదలకు ఈ విధంగా సాయం చేయడం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. పెద్దాయన డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి మన గ్రామంలో జన్మించడం మనందరి అదృష్టమని తెలిపారు. ఎంతో ఉన్నత ఆశయాలతో నెలకొల్పిన టోటల్ హెల్త్ సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోటల్ హెల్త్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్‌కెఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నంద్యాల, సూర్యవాస్తవంప్రతినిధి:** ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ డాక్టర్ జే.మురళీనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని, విద్యార్థులు తమ నృత్యాలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. తల్లి దండ్రులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలతో అలరించి ఉట్టి కొట్టే కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ నిర్మలదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆదోని (సూర్య వాస్తవం) :** పేద విద్యార్థులు దాతలు, ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా కోరారు. శనివారం ఆదోనిలోని వాసవి కళ్యాణ మండపంలో అవోపా సంస్థాపకులు కెఆర్ కృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకొని అధ్యక్షుడు ఆవోపా జిల్లా అధ్యక్షుడు ఆత్మకూరు సుబ్రమణ్యం సౌజన్యంతో నిరుపేద 40 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ సమాజ సేవకులు పేద విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు డైమండ్ రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు పి. రఘు, రాజేష్, అవోపా మహిళ విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, గీత పాల్గొన్నారు



# గ్రామాల్లో ఉచితంగా వైద్యసేవలు



**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:** మండలంలో బీపీ,షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని కోనంపేట వైద్యాధికారి సిద్దయ్య పేర్కొన్నారు. ఆకాంక్షాత్మక బ్లాక్ కార్యక్రమంలో భాగంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సిద్దయ్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో పర్యటించి గర్భవతులను గుర్తించి మొదటి మూడు నెలల లోపే పేర్లు నమోదు చేయించాలన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి షుగర్ బీపీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 100 శాతం పూర్తి చేయాలన్నారు. బిపి,షుగర్ ఉన్నవారికి తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీంద్ర,నీతి అభియోగ్ అధికారి వెంకట్రామిరెడ్డి, సూపర్వైజర్ సరస్వతి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ



**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:** రాష్ట్ర రవాణా,క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి హరితమ్మ వివాహ వార్షికోత్సవము సందర్భంగా బండపల్లి వద్దనున్న వృద్ధుల అనాథ శరణాలయంలోని వృద్ధులకు శనివారం పండ్లు, బ్రెడ్లు,తినుబండారాలు రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షఫీ నాయక్ మాట్లాడుతూ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,నిండు నూరేళ్లు ఉండాలని రానున్న ఐదేళ్లలో రాయచోటి నియోజకవర్గం వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. చిన్న వయసులోనే వైఎస్ఆర్సిపి కంచుకోటగా ఉన్నటువంటి రాయచోటి నియోజక వర్గాన్ని బద్దలు కొట్టి మంత్రి పదవిని అలంకరించాలన్నారు. రాబోయే 10 ఏళ్ల వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకుడు పకీరయ్య, రవీంద్రనాథ్, కావలి ఆంజనేయులు, రాజశేఖర్, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్లు డ్రైనేజీ
# కాలువలు ఏర్పాటు చేయాలి

**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పత్తికొండ పట్టణ శివారిలో ఉన్న వికె నగర్ ,పార్వతి కొండ కాలనీ, దిద్ది సేన్ కాలనీ లలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు త్రాగునీటి కొళాయిలు ఇంటి నంబర్లు ఏర్పాటు చేయాలని గ్రామ సభలో పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాంబాబుకు సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు నెట్టకంటయ్య తో కలిసి శుక్రవారం నాడు పత్తికొండ గ్రామపంచాయతీ ఆఫీస్ లో రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించిన సభలో సమస్యల తో కూడుకున్న వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి రాజా సాహెబ్ మాట్లాడుతూ పట్టణంలో గత 15 సంవత్సరాల కిందట ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి నిరుపేదలకు స్థలాలు ఇచ్చి వీకే ఆదినారాయణ రెడ్డి నగర్. పార్వతి కొండ కాలనీ .దిద్ది సేన్ కాలనీ. ఏర్పాటుచేసి పేద ప్రజలు కొట్టాలేసుకొని గత 15 సంవత్సరాల నుండి ఆ కాలంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం చేస్తున్నారు. ఇప్పటికే కరెంటు డిపార్ట్మెంట్ వారు గ్రామపంచాయతీ వారు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందనీ ప్రభుత్వం కొంతమందికి పట్టాలిచ్చి పక్క గృహాలు మంజూరు చేయడం కూడా జరిగినది అయితే మూడు కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు మరియు జల్ జీవన్ పథకం కింద ఇంటింటి కొలాయి ఏర్పాటు చేయాల్సింది ఆ పథకాన్ని పేదలకాల్లో ఇంప్లిమెంట్



చేయలేదు ఆ కాలనీలో నడవడానికి కూడా వీలు లేని గుంతలు డ్రైనేజీ కాలువలు లేనందువల్ల మురికి నీరు గుంతలలో నిల్వ ఉండడం ద్వారా నిరంతరం అనారోగ్యం గురై హాస్పటల్ పాలవుతున్నారు వర్షాకాలం వస్తే ఇంటిలో నుండి కాలు బయట పెట్టలేక మొకట్లోతు బురదతో నడవలేని దుస్థితి కొన్ని ఇండ్లకు ఇంటి నెంబర్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు ఈ కాలనీ సమస్యలపై అనేక దపాలుగా ప్రభుత్వ అధికారుల దృష్టికి ఆందోళన నిరసన చేసి అర్జీలు కూడా ఇవ్వడం జరిగింది ఆయన ఏమాత్రం కూడా ఈ కాలనీ పట్ల గత పాలకులు అధికారులు కనికరం చూపించలేదు ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం గ్రామ అభివృద్ధి సదస్సులు పెట్టి ఇట్లాంటి సమస్యలని గుర్తించి ప్రతిపాదనలు తయారుచేసి ఆ కాలనీ సమస్యల్ని గుర్తించి సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు జల్జీవన్ పథకం కింద ఇంటింటికి కొలాయి ఇంటి నెంబర్లు ఇచ్చి మా కాలనీ సమస్యలను పరిష్కరించాలని పత్తికొండ ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాసులు శంకర్ రవి ఓబులేష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని ప్రదాయిణి 'దానిమ్మ'

- జ్ఞాపక శక్తిని ప్రసాదించే దానిమ్మ పండు
- అల్జీమర్స్‌ను నివారించడంతో పాటు క్యాన్సర్‌ను దరిచేరనీయదు

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్ పండ్లు తినేవారికి దానిమ్మ రసం తీసుకోవ డంతో ఆరోగ్యానికి కి మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే వైద్యులు పండ్లను తినాలని చెబుతుంటారు. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. ఎందుకంటే పండ్లలో పోషకాలతోపాటు వ్యాధులను విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకక్తిని నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి. అలాంటి ఫండ్లలో దానిమ్మ ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా, తీపిగా ఉంటుంది. పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్ పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరువు. అందుకే వైద్య లు పండ్లను తినాలని, సూచిస్తుంటారు. ఎందుకంటే, పండ్లలో పోషక లతోపాటువ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు. చాలా రుచిగా, తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగ పడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం,



ఫాసరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే దానిమ్మ పండుతినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకుందాం దానిమ్మలో యాంటీ అక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడిపట్లు ఉంటాయి. ఇది! కణా లను దెబ్బతినకుండా కాపాడుతుంది, క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్తో బాధపడే వారికి మేలు చేస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మరసం తీసు కోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి, ఇతర రకాల ఆర్థరైటిన్లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తీసుకోవచ్చు. దానిమ్మ రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా. దానిమ్మ రసం తాగకూరదు. చర్మానికి దానిమ్మ ర సన్నీ రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపునొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు వచ్చే అవకాశాలు వున్నాయి.

## వికాస్ విహార్‌లో
# మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 112 వ జయంతిని శనివారం ప్రొద్దుటూరు పట్టణంలోని వికాస్ విహార్ మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు బస్సు పాసులు, పలకలు, ప్యాడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచమే మెచ్చిన అమ్మ



ఎంతోమందికి పేదవారికి ఆకలి తీర్చి విద్యాబుద్ధులు నేర్చిన అమ్మ మదర్ థెరిస్సా అన్నారు. ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి వారికి మానవత్వాన్ని మించినది లేదని మనిషికి మరణం ఉంటుందని కానీ మంచితనానికి మరణం ఉండదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షాకీర్ హుస్సేన్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

### - రాయలసీమ మహిళా శక్తి జిల్లా కార్యదర్శి మహబూబ్ బీ



**దువ్వూరు-సూర్య వాస్తవం :** కట్టుకున్న భార్య కన్నా కూతురిపై దాడి చేసిన వెంటనే అరెస్టు చేయాలని రాయలసీమ మహిళా శక్తి జిల్లా కార్యదర్శి మహబూబ్ బి పేర్కొన్నారు. శనివారం ఆమె దువ్వూరులో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 8 గంటలకు సమయంలో దువ్వూరు మండలం కాన గూడూరు గ్రామానికి చెందిన దావాజీ అమీర్ అనే వ్యక్తి తాగిన మత్తులో తన భార్య అయిన రేష్మ ను కత్తి తీసుకొని చంపడానికి వెంటపడ్డాడు. ఈ క్రమంలో ఆమె తన భారి నుంచి తప్పించుకుని పారిపోయినది, ఇంతలో అక్కడే ఆడుకుంటున్న తన ఆరు సంవత్సరాల చిన్న కూతురు హుస్సేన ను ఎత్తుకొని బండకేసి కొట్టినాడు, కింద పడిన పాపను గొంతుపై కాలుతో నొక్కుతూ ఉండగా అక్కడ దగ్గర్లో ఉన్న ఆ గ్రామ మహిళలు అతని దగ్గరకు వచ్చి కేకలు వేయగా అతను అక్కడి నుండి పాపనువదలి పారిపోయాడు,ఈ విషయం తెలుసుకున్న రాయలసీమ మహిళా శక్తి జిల్లా కార్యదర్శి దువ్వూరు మండల ఇన్చార్జి వనిపెంట మహబూబ్బీ స్పందించి రాత్రి సమయంలోనే పాపని మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించడం జరిగింది అని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కిరాతక తండ్రి పై మహిళా సంఘాలతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందిని ఆమె తెలిపారు .వెంటనే అతనిని ఆరెస్ట్ చేసి కట్టుకున్న భార్యకు కూతురికి న్యాయం చేయాలని తెలిపారు.

## విద్యార్థులు క్రీడలలో కూడా రాణించాలి

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి-సూర్య వాస్తవం:** క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏఐఎస్ఎఫ్ 89 వ వార్షికోత్సవం సందర్భంగా అండర్ 17 విభాగంలో వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని విద్యార్థులు క్రీడలలో పాల్గొని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్యార్థులు చదువు పైనే కాకుండా క్రీడలలో కూడా రానించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యతనిస్తోందని క్రీడాకారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చు కోవాలన్నారు. ఈ క్రీడా పోటీలలో ఓడిని వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

## రెండు గ్రూపులకు క్రైస్తవాస్తులను అమ్మే హక్కు లేదు

### - ప్రొటెక్షన్ గ్రూప్ నాయకులు కె. దేవానంద్



**రైల్వే కోడూరు -సూర్య వాస్తవం:** చర్చి ఆస్తులను ఏ గ్రూపులు కూడా రాయలసీమ జిల్లాల్లో ఉన్న ఎస్ ఏ ఎల్ సి చర్చి ఆస్తులను అమ్మే హక్కు జయరావుకు, విజయ్ కుమార్ వర్గాలకు పూర్తిస్థాయిలో అమ్మే హక్కు లేదని ఇరువర్గాలు ఏదో ఒకటి నిర్ణయించుకొని ఎన్నికలు జరిగితేనే తుది నిర్ణయం తీసుకోవాలని చర్చి ఆస్తుల రక్షణ నాయకులు కే, దేవానంద్ అన్నారు. రైల్వే కోడూరు పట్టణంలోని మిషనరీ బంగ్లాను గత ఐదు రోజుల క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోడను కూల్చిన విషయం తెలుసుకొని ఆయన పరిశీలించారు. అదేవిధంగా బాధితులైన క్రైస్తవులు చేపట్టిన నిరాహార దీక్షను పరిశీలించి వారికి ధైర్యాన్ని చెప్పారు. 12 సంస్థలు ఎస్ ఏ ఎల్ సి ద్వారా ఉన్నాయని కేవలం బోగస్ పత్రాలతో ఆస్తులను అతి తక్కువ ధరకు అమ్మేందుకు రెండు వర్గాలు పోటాపోటీగా పనిచేస్తున్నాయని ఇటువంటి వాటిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు నమ్మవద్దని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం గూడూరులోనే విజయ్ కుమార్ వర్గాన్ని పూర్తిస్థాయిలో అణిచివేసామని ఆయన అన్నారు. కేవలం ఈ వర్గం మోడరేట్ బిషప్ ఆరాధన జరుపుకునేందుకు మాత్రమే హక్కులు ఉన్నాయని ఆస్తులు అమ్మడానికి వీరికి ఎటువంటి అప్పులు లేవని ఆయన అన్నారు. ఏ ఎల్ సి 1960 వరకు ఎస్ ఎల్ సి వారికి అప్పగించారని కేవలం విద్యా వేదాంత సంబంధమైన సొసైటీస్ ద్వారా వీటిని అమ్ముకుండా ఉండాలని ఈ విషయాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెలుసుకోవాలని అన్నారు. వీటిపై తిరుపతి నందు 200 /2020 నెల్లూరు మరియు గూడూరు ప్రాంతాలలో రిజిస్టర్ల టిఆర్ ఏర్పాటు చేసిన నిబంధనలో రెండు వర్గాలకు చోటే లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుక రత్నం, కూని చంద్రయ్య, భాస్కర్, సంతోష్ పాల్గొన్నారు.

# వారంలోగా రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి

### - రాష్ట్ర భూ పరిపాలనశాఖ అదనపు కమిషనర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా-సూర్య వాస్తవం:** ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కాగా చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో... సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, రెవెన్యూ అధికారులతో రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై జరుగుతున్న రీ వెరిఫికేషన్ ప్రక్రియకు సంబంధించి చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివరించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వీరబల్లి మండలంలో ఫ్రీ హెూల్డ్ కు సంబంధించి 296 రిజిస్ట్రేషన్ లను విచారణ చేయడం జరుగుతోందని, ఇప్పటివరకు 161 రిజిస్ట్రేషన్ల సర్వే నంబర్లను క్షేత్రస్థాయిలో విచారణ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని వేగవంతంగా పరిశీలన పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అనంతరం రాష్ట్ర భూ పరిపాలన శాఖ అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఫ్రీ ఓల్డ్ భూముల రిజిస్ట్రేషన్లలో పలు అక్రమాలు జరిగినట్లు ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందడం జరిగింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్నమయ్య, వైయస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి, సత్యసాయి, ప్రకాశం ఆరు జిల్లాలలోని ఆరు మండలాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్లను రీ వెరిఫికేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్నమయ్య జిల్లాలో వీరబల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు పారదర్శకంగా రీ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందులో ఎవరి ఒత్తిడికి గురికారాదని సూచించారు. రికార్డ్స్ ఆఫ్ రీ వెరిఫికేషన్ కు సంబంధించి ఒక నిర్దిష్టమైన ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని, సదరు ప్రొఫార్మా లోని అన్ని అంశాలకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికను సమర్పించాలన్నారు. పైలట్ మండలంగా ఎంపికైన వీరబల్లి మండలంలో ఇంకనూ రీ వెరిఫికేషన్ చేయాల్సిన 135 రిజిస్ట్రేషన్ లను నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో వెంటనే విచారణ చేసి వారంలోగా నివేదిక సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘాస్వరూప్, నైదియా దేవి, ఆర్డీవో రంగస్వామి, తాసిల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి




**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :** జాతీయ లోక్ మెగా అదాలత్ ను విజయవంతం చేయాలని మదనపల్లె సెకండ్ ఏ డీజే అబ్రహం ఆదేశాలతో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి శిరీష, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి విజయ్ కుమార్ రెడ్డి లు కోరారు. స్థానిక ఏడీజే కోర్టు హాలులో శనివారం మదనపల్లె సబ్ డివిజన్ లోని ఎస్ఐ, సిఐ, డీఎస్పీలతో పాటు, న్యాయబదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ వచ్చే నెల 14న అత్యున్నత న్యాయస్థానాల ఆదేశాలతో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. రాజి కాదగ్గ అన్ని రకాల కేసులను కక్ష దారుల అంగీకారం మేరకు అప్పటికప్పుడే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సిబ్బంది మహిత, కృష్ణమూర్తి, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, సిఐలు ఎస్ఐలు డిఎస్పి పాల్గొన్నారు..

## రైతుపై ప్రత్యర్థి పైశాచిక దాడి



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** రైతుపై ప్రత్యర్థి పైశాచిక దాడికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం సాయంత్రం బి కొత్తకోట మండలంలో జరిగింది. బాధితుడు పోలీసులకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బి కొత్తకోట సీఐ రాజారెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని బద్దిపల్లెకు చెందిన రైతు సి రామప్పకు ట్రాన్స్కో అధికారులు రెండు నెలల క్రితం విద్యుత్ పోలును మంజూరు చేశారు. అపోలో రైతు రామప్ప తీసుకువచ్చి తన ఇంటి పక్కన ఉంచాడు. పక్క ఇంటికి చెందిన వెంకటస్వామి ఆపోలును గుట్టుగా రాత్రికి రాత్రే ఎత్తుకెళ్లి నాటు కోవడంతో రామప్ప వెళ్లి నిలదీశాడు. ఉదయం మిన్న కుండిపోయిన ప్రత్యర్థి వెంకటస్వామి సాయంత్రం రామప్ప ఒంటరిగా ఉండడానికి చూసి కర్రలతో పైశాచికంగా దాడి చేసి కాళు ్ళ విరిచి తీవ్రంగా గాయపరిచాడు. బాధితుని కుటుంబీకులు చికిత్స కోసం మదనపల్లి కు తరలించారు. ఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు వెంకటస్వామి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు .

## ఎమ్మెల్యే స్ఫూర్తితో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనను స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలోని 14వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని టిడిపి నాయకులు,వార్డు ఇంఛార్జ్ నాగూర్ వలి(షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం ఆయన వార్డు పరిధిలో జరుగుతున్న మురుగునీటి కాలువలు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగూర్ వల్లి మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం అభివృద్దే,ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న ఆదర్శ నాయకులు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అడుగుజాడల్లో నడవడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను ఆలకిస్తూ వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జహాకి కృతజ్ఞతలు తెలుపుతున్నానమన్నారు. ఆయన నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం అన్నిరంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రవీణ్ కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రవీణ్ కుమార్ నంద్యాల జిల్లా నందు సుమారు 7 నెలలపాటు జిల్లా పోలీస్ శాఖకు సేవలందించి విశాఖపట్నం అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ విభాగానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో బదిలీపై వెళ్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ని పోలీసు అధికారులు పూలమాలు, పుష్పగుచ్చాలు, షాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డీఎస్పీలు రామంజి నాయక్, యుగంధర్ బాబు, రవికుమార్, ఎ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు మంజునాథ్ రెడ్డి, ఇస్మాయిల్, కంబగిరి రాముడు, సుబ్రహ్మణ్యం, సుధాకర్ రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్లు నాగభూషణం శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).